ప్రజాశక్తి

బుధవారం 9 జూలై 2025

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

నేటి కార్మిక సమ్మెకు సర్వం సిద్ధం

◆ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో భారీ ర్యాలీలు
◆ మద్దతు తెలిపిన సిపిఎం, ప్రజా సంఘాలు
◆ నెల రోజులుగా అటు పారిశ్రామిక ప్రాంతంలోనూ, ఇటు గ్రామీణంలోనూ ప్రచార హోరు
◆ ప్రజల నుంచి స్పందన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి రూరల్

కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, 10 -12 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ సహా ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ప్రభుత్వ స్కీం వర్కర్లు, సిబ్బందిని రెగ్యులర్ చెయ్యాలని, రూ.26 వేలు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెకు విశాఖ, అనకాపల్లి జిల్లాల కార్మికవర్గం సిద్ధమైంది. ఇప్పటికే దశల వారీగా ప్రభుత్వ రంగ సంస్థలైన స్టీల్‌ప్లాంట్, షిప్‌యార్డు, భెల్, ఎల్ఐసి, పోర్టు, రక్షణ రంగం, హెచ్‌పిసిఎల్ తదితర చోట్ల,



చోడవరంలో బైకు ర్యాలీ



విశాఖలో సమ్మె సన్నాహక సమావేశంలో గొడౌన్ కార్మికులు

ప్రైవేట్ సంస్థల వద్ద సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలను హోరెత్తించారు. అనకాపల్లి గ్రామీణంలోనూ ఉధృత ప్రచారం సాగింది. తాము సమ్మెకు ఎందుకు దిగామో కార్మికులు తెలియజెప్పారు. ఈ సమ్మె కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వానికి పెను హెచ్చరిక అని తెలిపారు. సమ్మెకు సిపిఎం, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి.

సమ్మె రోజైన బుధవారం విశాఖ, అనకాపల్లిల్లో ఎక్కడిక్కడ కార్మికులు ఆందోళనలు చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లతో ప్రజల నెత్తిన ఆర్థిక భారం వేసే యోచనను మిగతా 2లో..



నిస్తార్‌ను అప్పగిస్తూ సంతకాలు చేస్తున్న అధికారులు

భారత నావికాదళంలోకి నిస్తార్

తయారు చేసి అప్పగించిన హెచ్‌ఎస్ఎల్ వార్త మెయిన్‌లో..

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జెడ్‌పి సమావేశ మందిరంలో జరగనుందని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి.నారాయణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు.

ఆహార భద్రత చట్టం అమలులో నిర్లక్ష్యం వద్దు

▶ వార్త 4లో..

రీసర్వే తప్పిదాలపై విచారణ

▶ వార్త 8లో..

విశాఖ విమల విద్యాలయాన్ని తెరిపించాలి

▶ వార్త 4లో..



సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, రైతులు

వ్యవసాయ భూములను సెజ్‌లకు ఇచ్చేది లేదు

ఆర్లి సచివాలయం వద్ద రైతుల ధర్నా వార్త మెయిన్‌లో..

సింహగిరి ప్రదక్షిణకు వేళాయె..!

◆ నేడు మధ్యాహ్నం 2 గంటలకు కదలనున్న శ్రీవారి పుష్పరథం ◆ ఐదు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం
◆ 32 కిలోమీటర్ల మేర కాలినడక ◆ మూడు వేల మందితో పోలీసు బందోబస్తు
◆ ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు ◆ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఆర్‌టిసి

ప్రజాశక్తి - వేపగుంట, విశాఖ కలెక్టరేట్ : ఆషాఢ పౌర్ణమి సందర్భంగా చతుర్దశి నాడు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సింహాచలం గిరి ప్రదక్షిణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. బుధ, గురువారాల్లో జరగనున్న ఈ కార్యక్రమానికి అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. మూడు వేల మందితో పోలీసు బందోబస్తు సమకూర్చారు. ప్రతి ఆరు కిలోమీటర్లకు ఒక బృందం చొప్పున మొత్తం ఆరు అధికార బృందాలను మూడు షిఫ్టులలో కలెక్టర్ నియమించారు. డిప్యూటీ కలెక్టర్ ర్యాంకు అధికారి పర్యవేక్షణలో ఒక్కో బృందంలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్, ఫైర్, పోలీసు, వైద్య, విద్యుత్, రెవెన్యూ, జివిఎంసి, ఆర్ అండ్ బి, రవాణా శాఖల అధికారులు, సిబ్బంది ఉంటారు. భక్తులకు ఎలాంటి అవసరమొచ్చినా ఈ బృందాలు తక్షణ సాయం అందిస్తాయని అధికారులు చెబుతున్నారు. భక్తుల సౌకర్యార్థం 1800-4250-0009, 0891-2507225 టోల్ ఫ్రీ నెంబర్లను యంత్రాంగం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు మృతిచెందడం, ఇతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఏ విధమైన లోపం తలెత్తకుండా మూడు సార్లు సమీక్షలు నిర్వహించింది. మంగళవారం రాష్ట్ర హోం మంత్రి అనిత అధ్యక్షతన జరిగిన మూడో సమావేశంలో తుది ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చ జరిగింది.



ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

ఏర్పాట్లు ఇలా..

5-6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి 200 మీటర్లకు ఒకటి చొప్పున మొత్తం మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నేటి కార్మిక సమ్మెకు సర్వం సిద్ధం

విరమించుకోవాలన్న డిమాండ్ ప్రజల నుంచీ గట్టిగా వినిపిస్తోంది. వారూ కార్మిక వర్గానికి తోడు కానున్నారు. ముఖ్యంగా రాజ్యాంగం కల్పించిన 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి దాని స్థానంలో కేంద్రం రుద్దే 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్రంలోని 'కూటమి' ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తాజాగా 10 గంటల పనిని కార్మికులు, ఉద్యోగులపై రుద్దే ప్రయత్నాలు చేస్తుండడంతో ఉద్యోగులు మండిపడుతున్నారు. భవన నిర్మాణ కార్మికులు, ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రభుత్వాలు ఉల్లంఘిస్తూ వస్తున్నాయి. ఏనాడో సుప్రీం కోరు సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు కనీస వేతనం అమలు చెయ్యాలని చెప్పినా ఇవ్వడం లేదంటూ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశాఖలో జరిగే సమ్మెలో స్విగ్గీ, జొమాటో, ఓలా తదితర గిగ్ వర్కర్లూ భాగస్వాములవుతున్నారు. జర్నలిస్టులు ఇప్పటికే మద్దతు ప్రకటించారు.

అనకాపల్లి జిల్లాలో స్కీం వర్కర్లు, ఫార్మా ప్రాంతాల్లోని కార్మికులు నెల రోజులుగా విస్తృతంగా సమ్మె ప్రచారం చేపట్టారు. ఆటో, జీపు జాతాలు నిర్వహించారు. సమ్మె నోటీసులు అందజేశారు.

జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు

విశాఖ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు దొండపర్తి డిఆర్ఎం ఆఫీస్ నుండి భారీ కార్మిక ప్రదర్శన జరుగనుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ తెలిపారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోనూ ఉదయం 10 గంటలకు కార్మిక ప్రదర్శన ఉంటుందని ఆ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సింహగిరి ప్రదక్షిణకు వేళాయె..!

132 తాగునీటి పాయింట్లు, 500 మరుగుదొడ్లు, ఆరు కంట్రోల్ రూమ్‌లు, 5 చోట్ల పబ్లిక్ అడ్రస్ సిస్టం, 32 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 18 నెట్ వర్కింగ్ ఆసుపత్రులకు వాటిని అనుసంధానం చేశారు. 18 అంబులెన్సులతో పాటు, యాంటీ వేనమ్‌ను వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉంచుతున్నారు. 109 ప్రదేశాల్లో 400 తాత్కాలిక మరుగుదొడ్లు, 120 శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ప్రతి టాయిలెట్ వద్ద పారిశుధ్య కార్మికుడు, సూపర్ వైజర్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. 32 రద్దీ ప్రదేశాల్లో 200 వాట్స్ సామర్థ్యం కలిగిన 750 ఎల్ఇడి దీపాలు అమర్చారు. ప్రతికూల ప్రాంతాల్లో సీసీ టీవీలు పెట్టి.. వాటిని తొలపావంచా వద్ద ఏర్పాటు చేసే ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అనుసంధానం చేశారు.

అప్పుఘర్ వద్ద 5 బోట్లను, 60 మంది గజ ఈతగాళ్లను, హైమాస్ లైట్లను పెట్టారు. దుస్తులు మార్చుకునేందుకు వీలుగా వసతి కల్పించారు. జోడుగుళ్లపాలెం వద్ద సముద్ర స్నానాలకు అనుమతించటం లేదు. ఆర్‌టిసి 200 బస్సులను ఏర్పాటు చేసింది.

భక్తుల విశ్రాంతి కోసం ప్రత్యేక ప్రాంతాల్లో వసతులు

పాఠశాలలు, కల్యాణ మండపాల్లో మొత్తం 14 చోట్ల విశ్రాంతి ప్రాంతాలను గుర్తించారు. కుర్చీలు, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించారు. చెట్ల కొమ్మలను తొలగించి, విద్యుత్ తీగలు వేలాడకుండా చర్యలు చేపట్టారు. టాయిలెట్లకు నీరు సరఫరా చేసేందుకు గాను 50 ట్యాంకులను సిద్ధం చేశారు.

కదలనున్న ప్రచార రథం

బుధవారం మధ్యాహ్నం సింహాచలం కొండ దిగువన తొలిపావంచా వద్ద నుంచి అప్పన్నస్వామి నమూనా విగ్రహంతో పుష్పరథం ప్రారంభమవుతుంది. రథాన్ని ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు జెండా ఊపి ప్రారంభిస్తారు. రథం వెంట లక్షలాది మంది భక్త జనం గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుడతారు.

తొలిపావంచా నుంచి మొదలయ్యే ప్రదక్షిణ పాత అడివివరం మీదుగా పైనాపిల్ కాలనీ, ముడసర్లోవ, హనుమంతవాక, విశాలాక్షినగర్, జోడుగుళ్ల పాలెం, అప్పుఘర్, ఎంవిపి.కాలనీ, వెంకోజీ పాలెం, ఇసుకతోట, హెచ్‌బి.కాలనీ, సీతమ్మధార, అల్లూరి విగ్రహం, బాలయ్య శాస్త్రి లేఅవుట్, పోర్టు స్టేడియం, కంచరపాలెం, మాధవధార, మురళీ నగర్, ఎన్ఏడీ కూడలి, గోపాలపట్నం బంకు, ప్రహ్లాదపురం, పాత గోశాల కూడలి మీదుగా తిరిగి తొలిపావంచా వద్దకు చేరుకోవడంతో 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ పూర్తవుతుందని ఆలయ ఇఒ వేంద్ర త్రినాధరావు తెలిపారు.

జగన్నాథ రథయాత్ర ఆదాయం రూ.90.42 లక్షలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టౌన్‌కొత్తరోడ్డులో ప్రసిద్ధి చెందిన జగన్నాథస్వామి రథయాత్ర మహోత్సవాలు ముగిసాయి. మంగళవారం ప్రధాన ఉత్సవ అధికారి టి.అన్నపూర్ణ, ఆలయ ఇఒ టి.రాజగోపాల్‌రెడ్డి, విశాఖ జిల్లా తనిఖీదారు ఎం.శ్రీధర్, ఉత్సవ్ కమిటి సభ్యులు, పోలీసుల సమక్షంలో హుండీలు తెరిచి లెక్కింపు చేయగా, రథయాత్ర పది రోజులకు గాను హుండీ ఆదాయం రూ.19,42,570 వచ్చింది. ఈ సంవత్సరం రథయాత్ర మహోత్సవాల్లో మొత్తం రూ.90,42,113 ఆదాయం వచ్చిందని అధికారులు ప్రకటించారు.

కిందటి సంవత్సరం కంటే రూ.4,90,445 అధికంగా వచ్చిందన్నారు. ఈనెల 14న దేవస్థానం వద్దనే మహా అన్నదానం కార్యక్రమం జరుగుతుందని దేవస్థానం ఇఒ రాజగోపాల్ రెడ్డి మీడియాకు తెలిపారు.

మెగా పేరెంట్స్ టీచర్స్‌డేపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మెగా పేరెంట్స్ టీచర్స్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర్ ప్రసాద్ జిల్లా విద్యాశాఖ,సమగ్ర శిక్షా మరియు మండల విద్యాశాఖ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశం నిర్వహించారు. మెగా పిటిఎం ఏర్పాట్లు గురించి, అతిధుల ఆహ్వానం,సాక్షి నమోదు, మొక్కలు పాఠశాలలకు చేరయా లేదా? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎస్‌ఆర్‌వికెఎం కిట్స్ అందరికీ అందేటట్లు, యూనిఫామ్స్ అందరూ వేసుకునేటట్లు, తల్లికివందనం రానివారు అప్లై చేయడానికి వీలుగా ఏర్పాటు చేసుకుని, వెరిఫై చేయించి,రిలీజ్ చేసేటట్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు.

కల్వర్టు పనుల జాప్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టౌన్‌కొత్తరోడ్డు ప్రధాన రహదారిలోని కల్వర్టుపై చేపట్టిన వంతెన నిర్మాణ పనుల జాప్యంపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వంతెన పనులు మెల్లగా సాగుతూ ఉన్నందున ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఆయన మంగళవారం పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ పై అసహనం వ్యక్తం చేశారు. రోజుల తరబడి పనులు చేస్తే ప్రజలు ఎలా ప్రయాణాలు చేస్తారని ప్రశ్నించారు. కుంటి సాకులు చెప్పి పనిచేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎమల్షన్‌తో గృహశోభ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : తెలుగు వారింటికి ప్రత్యేక కలర్‌షేడ్ గైడ్, ట్రాక్టర్ ఎమల్షన్‌తో గృహశోభ తీసుకురావడం జరిగిందని ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ సిఇఒ అమిత్ సింగ్లే తెలిపారు. నగరంలోని ఒక హోటల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగు సీరియల్స్‌లో కనిపించే ఇంటి రంగుల ఆధారంగా దీనిని రూపొందించామన్నారు.

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-I AT VISAKHAPATNAM
E.A. 39/2025 in C.C. 197/2024

Between:
Nanduri Ramakrishna,
S/o late Suryanarayana Murthy, aged 76 years, Retired employee of Indian Oil Corporation, residing at Plot No. 132, Sector-8, MVP Colony. Visakhapatnam-530017.
. . . Petitioner/D.Hr

And:
Shri Rapaka Aswini Kumar,
S/o. Shri R.V.N. Murthy, aged about 38 years, Riganta & Co., Elevator Business, Flat no.S-4, Maruthi Apartments, near M.V.P.Colony Police Station, M.V.P.Colony, Visakhapatnam-530017.
. . . Respondent/J.Dr

నోటీసు

E.A. 39/2025 in CC 197/2024 కేసుకు సంబంధించి గౌరవ న్యాయస్థానం వారు కంప్లైనెంట్ అయినా నండూరి రామకృష్ణ, ప్లాట్ నెం.132/సెక్టార్ 8, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నం-17. ప్రతివాది రాపాక అశ్విని కుమార్ రిగంట & కో ఫ్లాట్ నెం ఎస్-4, మారుతీ అపార్ట్మెంట్స్, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నం -17కు పలుమార్లు కోర్టు పత్రం ద్వారా సమన్లు జారీ చేసినప్పటికీ వారు ఉద్దేశపూర్వకంగా దానిని తిరస్కరించడం జరిగింది . కావున ఈ పత్రిక ప్రకటన ద్వారా ప్రతివాది **తేదీ 16-07-2025 ఉదయం 10:30 గంటలకు** గౌరవ న్యాయస్థానం ముందు వారు గానీ వారి తరుపున వకీలు కానీ హాజరై వారి ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్న యెడలా గౌరవ కోర్టు వారికి తెలియజేయాలని లేనియెడల పై కేసు పై పరోక్షముగా తీర్మానం అగునని ఇందుమూలంగా గౌరవ కోర్టు వారు పత్రికా ముఖంగా ఉత్తర్వుల ద్వారా తెలియజేయడమైనది.

నండూరి రామక్రిష్ణ
ప్లాట్ నెం.132/సెక్టార్ 8,
ఎంవీపీ కాలనీ
విశాఖపట్నం-17.

విశాఖపట్నం
తే:08-07-2025

In the court of the Hon'ble XIII Addl. District Judge, Narasaraopet.
MVOP No. 7/2019

Between :
Jangam Venkatesh .... Petitioner
And
Kallepalli Ravi and others .... Respondents

Respndent No.4
Kaligi Durga Rao,
S/o Appala Swamy,
A/40 yrs, D.No. 3-94,
Saripalli (V), Pendurthi (M),
Visakhapatnam District- 531173.

పై నెంబరు ఎంవిఓపి నందు నేను పిటీషనర్ అయి వున్నాను. పై MVOP No. 7/2019 నందు రెస్పాండెంట్-4 అయిన Kaligi Durga Raoకి ఎన్నిసార్లు సమన్లు జారీ చేసినను తీసుకోని యెడల ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియ పరచటమైనది. వాయిదా తేది : 08-08-2025న మీరు గానీ మీ తరఫు వకీలు ద్వారా గానీ మీకు గల ఆక్షేపనలను తెలుపుకొన గలరు. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయటమైనది.

(శ్రీయుత కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 08-08-2025

P.Chakrapani,
Advocate,
Narsaraopet,
Cell : 98856 44203.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, ANAPARTHI
O.S.No.256 / 2023

Between:
Sathi Lakshmi Kamala alias Kamala ...Plaintiff
and
Mallidi Siva Prasad Reddy
& others ...Defendants

D3: Mallidi Srinivasa Reddy, S/o. (Late) Satyanarayana Reddy, Private Employee, C/o. M.Surreddy, D.No.22-202, Salipeta, Eswaridevi Nagar, Pedagadi, Visakhapatnam.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా, పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**01-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Dr. మేడపాటి ధర్మారెడ్డి,
A.U.V. స్వామి
న్యాయవాదులు, ప్రతాప్‌నగర్, కాకినాడ
సెల్: 8099505050

R.G.V. పట్నాయక్
న్యాయవాది, అనపర్తి

వేలం ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: నర్సీపట్నం
E.P.No.2/2024 in O.S.No.1/2022

Between:
పత్తికాయల వెంకట సాయిశ్రీకాంత్ ...DHr
మరియు
గేదెల ఉమ ..JDr

పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDr తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.**25-07-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: Visakhapatnam District, Kota Ooratla Sub-Division, Natavaram (M), Yellavaram Dondapeta Gram Panchayat, Yellavaram Dondapeta Zeroyathi, Dry Land to an extent of Ac.0.50 cents or 0.202 hectares out of an extent of Ac.0.75 cents in S.No.46/2A1 situated within the following boundaries: **East:** R&B Road, **West:** Land belongs Sabbavarapu Sriramulu, **North:** Tandava Kaluva, **South:** Gedda.

With all other easementary rights etc.
DHr Value: Rs.25,00,000/-
Amin Value: Rs.55,00,000/-, JDr Value: Not given

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

మహారాజశ్రీ నర్సీపట్నం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 400 / 2023

బిట్వీన్: బుద్దా చిట్టెమ్మ . . . వాది
మరియు:
కొల్లుసహదేవుడు మరికొందరు
. . . ప్రతివాదులు

టు: మురుకుర్తి కుమారి
D/o.కొల్లు నారాయణరావు @ ముసిలి
వయస్సు 34, గొల్లపేట, అనంత పద్మనాభం శివారు, పి.పురం, నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా.

యిందలి ప్రతివాదిపై ఒ.ఎస్. 400/2023 పై దావా నిమిత్తం శ్రీకోర్టు వారు ఆదేశము ప్రకారము మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను తీసుకోనందున శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు (సమన్లు) పంపడమైనది. సదరు విషయములు మీకు ఎట్టి ఆక్షేపణలు యున్నను **తే: 28-7-2025దిన ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనిచో మీ పై పరోక్షమున తీర్మానము చేయుదురు.

HG 28-07-2025

K.KONDALA RAO
M.L.S.RAM, Advocates
Narsipatnam.
Cell : 9849251636

Narsipatnam
Dt. 08-07-2025

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
I.P. 44/2024

Between:
Tammineni Raja Venu Gopala Krishna & another...**Petitioners**
And:
Chantipalli Durga Narendra Reddy & 43 others ...**Respondents**

NOTICE

To
Respondent No-7
K.Srinu, D.No.58-26-26, Gavara Street, Butchirajupalem, Gopalapatnam, Visakhapatnam-27.
Respondent No-18
Bolla Guruva Reddy,
D.No.9-39/1 Vaibhava Nagar Kommadi Road Madhurawada Visakhapatnam-48.

Please take notice that the above I.P. 44/2024 filed against you and other respondents for declaring the petitioners as insolvents stands posted to **14-07-2025** for your appearance. If you have any objections you may attend either personally or through an Advocate before the above said Court **at 10.30 A.M. on 14-7-2025** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Court)

MALLA TULASIRAM
Advocate
Pendurthi,
Visakhapatnam
Cell:93484 22444

Visakhapatnam
Date:8-07-2025

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
I.A.109/2024 in I.P.44/2024

Between:
Tammineni Raja Venu Gopala Krishna & another ...**Petitioners**
And:
Chantipalli Durga Narendra Reddy & 43 others ...**Respondents**

NOTICE

To
Respondent No-7
K.Srinu, D.No.58-26-26, Gavara Street, Butchirajupalem, Gopalapatnam, Visakhapatnam-27.
Respondent No-18
Bolla Guruva Reddy,
D.No.9-39/1 Vaibhava Nagar Kommadi Road Madhurawada Visakhapatnam-48.

Please take notice that the above I.A. 109/2024 in I.P. 44/2024 filed against you and other respondents for grant of interim protection to the petitioners stands posted to **14-07-2025** for your appearance. If you have any objections you may attend either personally or through an Advocate before the above said Court **at 10.30 A.M. on 14-7-2025** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Court)

MALLA TULASIRAM
Advocate
Pendurthi
Visakhapatnam
Cell: 93484 22444

Visakhapatnam
Date:8-07-2025

IN THE HONOURABLE COURT OF THE 13TH ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT GAJUWAKA
A.S.No. 20 OF 2023

Between:
Sri Bobbari Ramana
. . . Appellant (Plaintiff)
And:
Smt. Mulukuntia Sushma and 2 others.
...Respondents(Defendants)

NOTICES TO RESPONDENTS NOS. 1 AND 2:

1. Smt. Mulukuntla Sushma, D/o. M.Sankar, Resident of D.No.26-54-8 Old D.No.7-13/6, Prasanthi Nagar, Chinagantyada, Gajuwaka Mandal, Visakhapatnam-530 026.
2. Sri. Mulukuntla Sankar, S/o. Siva Rama Krishnayya, Resident of D.No.26-54-8, Old D.No.7-13/6, Prasanthi Nagar, Chinagantyada, Gajuwaka Mandal, Visakhapatnam-530 026.

Please take notice that the above named appellant has instituted the above said appeal against the respondent nos.1 to 3 to set aside the decree and judgment passed by the Principal Senior Civil Judge, Gajuwaka in O.S.No.76/2017 on 15-02-2023 and allow the memorandum of civil appeal in favour of the appellant in the said O.S.No.76/2017 with costs and such other reliefs and also filed petition in I.A.NO.440/2023 to grant interim injunction restraining the respondents/defendants, their men and agents from alienating the share of property of the petitioner/appellant in plaint schedule property, pending disposal of the appeal, and both the above said appeal and the petition are posted to 10-07-2025. The Honourable Court ordered the respondents nos. 1 and 2 to appear personally or through an advocate before the Honourable Court on **10-07-2025 at 10-30 A.M.,** and failing which the matter will be heard and determined in your absence ex-parte as per the law.

(By Order of the Honourable Court)

Sri B. MURALI KRISHNA RAJU
Smt. K. SATYA VANI
Sri B. DEVA KIRAN RAJU,
Advocates, D.No.12-60-29,8, 1st Floor Beside Padmaja Clinic, Opp. Aruna Lod B.C. Road, Gajuwaka Visakhapatnam-2. Cell 9703260078

INTHE HONOURABLE COURT OF THE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION)-CUM-XI METROPOLITAN MAGISTRATE, AT ANAKAPPALLI
O.S.NO.18 OF 2022

Between:
M/s. Sri Laxmi Narasimha Financiers.
. . . Plaintiff..
And:
Smt. Modalavalasa Deepa.
. . . Defendant

SUMMONS TO:
Smt. Modalavalasa Deepa,
W/o.Sri Modalavalsa Krishna Rao,
Residing at D.no.1-33, Bonkula Dibba, Paravada, Paravada Mandalam, Visakhapatnam-531021,
Aadhar card no.2587 6951 7338,
Phone no. 9542200999..

Please take notice that the above named plaintiff has instituted the above said suit against you i.e., the defendant in the suit for recovery of an amount of Rs.17,53,509/- (Rupees seventeen lakhs fifty three thousand and five hundred nine only) is due from the defendant towards the suit mortgage debt and costs and that the same be paid along with further costs and interest within a stipulated time and in default, the plaintiff is entitled to apply for a final decree for the sale of the mortgaged property shown in the plaint schedule or sufficient part thereof and sale proceeds deposited in court and applied in payment to the plaintiff towards the mortgage debt and in case the sale proceeds out of the sale of entire mortgaged property are not sufficient to discharge the entire decree debt the plaintiff is entitled to recover from the defendant the balance of the amount personally and grant costs of the suit and such other reliefs and the said suit is posted to 25-07-2025. The above said Honourable Court ordered the defendant to appear personally or through an advocate before the Honourable Court on 25-07-2025 at 10-30 A.M., and failing which the matter will be heard and determined in your absence ex-parte as per the law.

(By Order of the Honourable Court)

Sri B. MURALI KRISHNA RAJU
Smt. K. SATYA VANI
Sri B. DEVA KIRAN RAJU,
Advocates, D.No.12-60-29,8, 1st Floor Beside Padmaja Clinic, Opp. Aruna Lod B.C. Road, Gajuwaka Visakhapatnam-2. Cell 9703260078

ఎంఎస్ఆర్ లే-అవుట్ పార్కును పరిశీలించిన కమిషనర్



పార్కును పరిశీలిస్తున్న జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి జోన్-2 పరిధిలోని ఎంఎస్ఆర్ లే-అవుట్ పార్కుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని అధికారులను జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన రెండవ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ రావుతో కలిసి ఎంఎస్ఆర్ లే-అవుట్ పార్కును పరిశీలించారు. పార్కులో ఓపెన్ ఆడిటోరియం, జిమ్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్‌మెంట్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, బౌండరీ వాల్, హార్టికల్చర్ పనులను పరిశీలించి, పార్కును ఎప్పుడు, ఎంత నిధులతో అభివృద్ధిపరిచారని ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పార్కుకు సంబంధించిన కొంత స్థలాన్ని ప్రైవేటు స్థల యజమానులకు, ప్రైవేటు స్థల యజమానుల స్థలాన్ని పార్కుకు అధికారికంగా మార్పు చేయు విషయానికి సంబంధించి ఆయా స్థలాలను, సంబంధిత పత్రాలను, కొలతలను, సర్వే రికార్డులను కమిషనర్ పరిశీలించారు. ప్రైవేటు స్థల యజమానులతో మాట్లాడుతూ వారికి ఆ స్థలం ఎలా సంక్రమించిందని, స్థలం మార్పును కోరుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి సంబంధించిన పత్రాలను కమిషనర్ పరిశీలించారు. పార్కుకు సంబంధించిన స్కెచ్ మ్యాప్‌తో సహా పూర్తి వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్‌రావును కమిషనర్ ఆదేశించారు.

అనంతరం సమీపంలోని అపార్ట్‌మెంట్ సెల్లార్ ఫ్లోర్లో ఉన్న డస్ట్ బిన్లను పరిశీలించి, అందులో ఎన్నో రోజుల నుండి ఉండిపోయిన చెత్తను జివిఎంసి వాహనాలకు ఎందుకు అందించలేదని నివాసితులను ఆరా తీసి వారికి జరిమానా విధించాలని సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిషోర్‌కుమార్‌ను కమిషనర్ ఆదేశించారు. ఎదురుగా నూతనంగా నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్‌కు గ్రీన్ నెట్ కప్పి నిర్మాణం చేపట్టనందున, బిల్డింగ్ మెటీరియల్ రోడ్డుపై వేసి నిర్మాణం చేపడుతున్నందున వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఎమ్ఆర్‌డిఎ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, జివిఎంసి సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాస్, ఎసిపి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



చికిత్స పొందుతున్న వ్యక్తి

ప్రజాశక్తి -మధురవాడ : జాతీయ రహదారిలో కారుషెడ్ కూడలి వద్ద సోమవారం రాత్రి గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ వ్యక్తిని స్థానికులు కెజిహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నట్లు సిఐ జి.బాలకృష్ణ తెలిపారు. ఆయన వివరాలు తెలియలేదని, సంబంధిత వ్యక్తి బంధువులు ఉంటే పిఎం.పాలెం సిఐ 9440796060 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా జట్లమ్మ తల్లి పండగ

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని రేవిడి గ్రామంలో ఉన్న జట్లమ్మ తల్లి గ్రామ దేవత పండగను మంగళవారం ఆ గ్రామానికి చెందిన 62 మంది ఆటో డ్రైవర్లు ఘనంగా నిర్వహించారు. ఏటా జులై మొదటి వారంలో వచ్చే మంగళవారం జట్లమ్మ తల్లి పండగను ఘనంగా నిర్వహిస్తామని ఆటో స్టాండ్ అధ్యక్షులు ఎం.రమణ తెలిపారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాటాలతో గ్రామమంతా సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

240 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన మధురవాడకు చెందిన నియో విజన్, నియో స్కిన్ హాస్పిటల్ సహకారంతో డచ్ రోడ్డులోని ఫౌండేషన్ కార్యాలయం వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు బాలకృష్ణ, సుహాసిని 240 మందికి నేత్ర వైద్య పరీక్షలు, చర్మ సంబంధిత పరీక్షలు చేశారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కె.శ్రీరామచంద్రమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కె.శ్రీనివాసరావు, భానోజీరావు, మాజీ కౌన్సిలర్ గంటా నూకరాజు, ఆసుపత్రి పిఆర్ఒలు సాయికుమార్, కె.సాయిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోలార్ సిస్టం ఏర్పాటుకు సన్నాహాలు

ప్రజాశక్తి -పద్మనాభం : పిఎం కుసుమ పథకం కింద మండలంలోని 30 ఎకరాల్లో సోలార్ సిస్టం ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా పాండ్రంగి పంచాయతీ పరిధిలో ఉన్న ఏనుగులపాలెంలో 15 ఎకరాలు, కృష్ణాపురం పంచాయతీ పరిధిలోని స్ప్రింగ్ ఫీల్డ్ ప్రైవేట్ పాఠశాల సమీపంలో 15 ఎకరాలు భూమిని సేకరిస్తున్నారు. ముందుగా ఈ భూముల్లో సోలార్ సిస్టం అమర్చి మండలంలో ఉన్న వ్యవసాయ విద్యుత్తు సర్వీస్‌లకు అనుసంధానం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్ఇ శ్యాంబాబు, డిఇ పోలాకి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలో 2471 వ్యవసాయ విద్యుత్తు సర్వీసులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ రాజశేఖర్, ఎఇలు జగన్మోహన్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని పాండ్రంగి పంచాయతీ పరిధి కురపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధాయురాలిగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన పిన్నింటి శ్రావణిని గ్రామస్తులు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు శ్రావణి తమ పిల్లల జీవితాలనే కాక తమ జీవితాలలో కూడా వెలుగులు నింపారని, పాఠశాల అభివృద్ధికి ఆమె కృషి చేశారని కొనియాడారు. ఇప్పటివరకు ఈ స్కూలుకు వచ్చిన ఉపాధ్యాయులలో అత్యుత్తమ ఉపాధ్యాయురాలు అని అన్నారు. ఆమె ఈ స్కూల్ నుంచి బదిలీపై వెళ్లడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నీలంశెట్టి చిన్నయ్య, గొర్లె శంకర్, రీసు సంతోష్, బత్తిన పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి -తగరపువలస : గత నెల 27, 28 తేదీల్లో కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన భీమిలి మండలం, లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులను పాఠశాలలో మంగళవారం అభినందించారు. ప్రతిభ చూపిన వారిలో నలుగురు టెన్త్ విద్యార్థులు, ఒకరు 9వ తరగతి విద్యార్థి ఉన్నారు. హెచ్ఎం డి.సత్యారావు, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్.వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

ప్రజాశక్తి-వేపగుంట : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం అంతరాలయ దర్శనం కల్పించారు.

ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-వేపగుంట : ఎన్నికల జాబితా నిర్వహణపై బూత్ లెవెల్ ఆఫీసర్లకు మంగళవారం పెందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో రెండో రోజూ శిక్షణ కొనసాగింది. ఇఆర్ఒ, ఎఇఆర్ఒ ఆధ్వర్యాన మంగళవారం 50 మందికి ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, సవరణ వంటి కార్యక్రమాలను పక్కాగా నిర్వహించేలా వివరించారు. ఈ శిక్షణ 14వ తేదీ వరకూ కొనసాగనుంది.

రీడింగ్ రూమ్‌కు 20 కుర్చీల వితరణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న వివేకానంద రీడింగ్ రూమ్‌కు ఫిజియో థెరపీ వైద్యులు ఎం.ఆదిత్య, స్థానికులు శ్రీరామమూర్తి చెరొక 10 చొప్పున ప్లాస్టిక్ కుర్చీలను మంగళవారం నిర్వాహకులకు అందజేశారు. ఇందుకు గాను వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ భారత్ భీమిలి శాఖ కన్వీనర్ ఎస్.జోగారావు, గౌరవాధ్యక్షులు గాడు పైడిరాజు, గౌరవ సలహాదారులు కె.ముత్యాలరావు, కనకల సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలుర హాస్టల్లో ఉచిత ప్రవేశం

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 10వ వార్డు పరిధి పాతడైరీఫాం, ఇందిరానగర్‌లో ఉన్న ఆనంద్ మార్గ్ చిల్డ్రన్ హోమ్‌లో పేదలు, అనాథ బాలుర ఉచిత ప్రవేశానికి నిర్వాహకులు అవకాశం కల్పిస్తున్నారు. ఆరేళ్ల నుంచి పదేళ్ల లోపు వయసున్న బాలురకు ఉచితంగా విద్య, వసతి, భోజన సౌకర్యం కల్పించనున్నట్టు హోమ్ ఇన్‌ఛార్జి ఆచార్య సౌమ్యానంద అవధూత ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం విశాఖ జిల్లాకే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న అర్హత కలిగిన విద్యార్థులందరికీ ఈ అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు 8074267791, 9550775518 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

గీతంలో సైన్స్ విద్యార్థులకు పరిశోధనా అవకాశం

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న నాలుగు సంవత్సరాల బిఎస్‌సి కోర్సుల ప్రవేశం పొందే విద్యార్థులు ఎటువంటి అదనపు రుసుము చెల్లించకుండా మేనేజ్‌మెంట్, సామాజిక శాస్త్రాలకు సంబంధించిన సబ్జెక్టులను మైనర్ సబ్జెక్టులుగా ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంవత్సరాల బిఎస్సీ (ఆనర్స్) కోర్సులు, 3 సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. భౌతిక శాస్త్రంలో క్వాంటమ్ ఫిజిక్స్ వంటివి ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్ టెక్నాలజి వంటివి, బిసిఎలో కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటివి ప్రవేశపెట్టామని తెలిపారు.

నాలుగు సంవత్సరాల బిఎస్సీ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులు రెండు, మూడు సంవత్సరాలలో పరిశోధన ప్రాజెక్టులను చేపట్టే విధంగా ఇంటర్న్‌షిప్‌లతో ప్రొత్సహిస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ కోర్సులలో ప్రవేశం పొందగోరేవారు వివరాల కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను సంప్రదించాలని సైన్స్ అడ్మిషన్ల కోఆర్డినేటర్ డాక్టర్ మాదవప్రసాద్ తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు వెల్లడించారు.

జల వనరుల ఎఇఇల సంఘం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి- భీమునిపట్నం : ఎపి జలవనరుల శాఖ ఉమ్మడి విశాఖ జిల్లా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక నగరంలోని ఆ శాఖ కార్యాలయంలో జరిగింది. సంఘం నూతన అధ్యక్షునిగా బి.విజయ్‌కుమార్ (విశాఖ), ప్రధాన కార్యదర్శిగా ఆర్.విజయ్‌కుమార్ (భీమిలి), అసోసియేట్ అధ్యక్షులుగా కె.పైడినాయుడు (క్వాలిటీ కంట్రోల్), ఉపాధ్యక్షులుగా ఎ.ప్రకాష్ (చోడవరం), ఎం.శ్రీరామకపిల్ (స్పెషల్ మైనర్ ఇరిగేషన్), కోశాధికారిగా ఎన్.రావు, సహాయ కార్యదర్శులుగా ఎం.రాంజీ, ఎ.రాజేష్, అక్తరి భానుఅమీనా, వివికె.సాయిలక్ష్మి ఎన్నికయ్యారని ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల సంక్షేమానికి సంఘం కృషి చేస్తుందన్నారు. ప్రమోషన్లు, శాఖా పరమైన సమస్యలపై ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు.

పలుచోట్ల 'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాశక్తి- యంత్రాంగం

ఆనందపురం : "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం భాగంగా ఆనందపురం మండలంలోని దబ్బంద, శొంఠ్యాం గ్రామాల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.

ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని గణబాబునగర్, సూర్యతేజనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, ఏడువాక సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయితీ జోడుగుళ్ళు, నారపాడు, నల్లరేగుల పాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. టిడిపి పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జి కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ రాజుబాబు, గండి వంశీదీప్, గండిముత్యాల నాయుడు, బర్నికాన సాయినాదరావు, శాప్ డైరెక్టర్ పిబివిఎస్ఎన్.రాజు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని మడుతూరు, దోసూరు గ్రామాలలో టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజాన రమేష్ కుమార్, పీలా తులసి రాము, రాజాన అప్పలనాయుడు, కాండ్రేగుల అప్పారావు, దేశంశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

రవీంద్ర భారతి వద్ద ఆందోళన

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆరు రోజులుగా ద్వారకానగర్ మూడో లైన్‌లోని రవీంద్ర భారతి స్కూల్ తెరవకపోవడంతో పాఠశాల వద్ద మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. 'మెయింటినెన్స్ రీత్యా కొద్ది రోజులు స్కూల్ తెరవబడదని' విద్యార్థుల తల్లిదండ్రులకు యాజమాన్యం మెసేజులు పంపింది. ఆరు రోజులైనా పాఠశాల తెరవకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. డిఇఒ దృష్టికి వెళ్లడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. స్కూల్ యాజమాన్యం టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నెలవారీ ఇఎస్ఐ కంట్రిబ్యూషన్ 2020 సంవత్సరం నుండి చెల్లించడం లేదు. దీంతో ఇఎస్ఐ అసిస్టెంట్ కమిషనర్ ముందుగా రవీంద్ర భారతి స్కూల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. అయినా సరే స్పందన లేకపోవడంతో గత గురువారం ఇఎస్ఐ అధికారులు రవీంద్ర భారతి పాఠశాలను సీజ్ చేశారు. దీనిపై డిఇఒ స్పందిస్తూ స్కూల్ యాజమాన్యం ఇఎస్ఐ చెల్లించకపోతే ఆఫీసు కార్యాలయాన్ని సీజ్ చేయాలని, పాఠశాలను కాదని ఇఎస్ఐ అధికారులకు సూచించారు. అధికారులు ఎవరైనా పిల్లల భవిష్యత్తు దెబ్బతినకుండా చూడాలని చెబుతూ స్కూల్ తెరవాలని యాజమాన్యానికి ఆదేశించారు. బుధవారం నుండి స్కూల్ తెరుస్తామని సిబ్బంది చెబుతున్నారు. వేలకు వేలు ఫీజులు తీసుకునే యాజమాన్యం నిర్లక్ష్య ధోరణిపై పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

ఆహార భద్రత చట్టం అమలులో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి- సీతమ్మధార, కలెక్టరేట్ : ఆహార భద్రత చట్టం అమలులో నిర్లక్ష్యం వద్దని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు చెప్పారు. రైల్వే న్యూ కాలనీ, తాటిచెట్లపాలెం, మురళీనగర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ డిపోలను మంగళవారం ఆయన సందర్శించారు. కొన్ని రేషన్ డిపోల్లో నంబర్ బోర్డులను అమర్చకపోవడం, కొన్నిచోట్ల సరుకుల పంపిణీ రికార్డుల్లో వ్యత్యాసాలు ఉండటంతో డీలర్లపై కేసులు నమోదు చేయాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. రైల్వే న్యూ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో 100 గుడ్లు వ్యత్యాసం ఉండటంతో తగు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. మురళీనగర్‌లోని జివిఎంసి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం తీరును పరిశీలించారు. కోడిగుడ్డు రికార్డుల్లో వ్యత్యాసాన్ని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రతి మూడు నెలలకోసారి తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. ఆయన వెంట నోడల్ అధికారి పి.యూన్నీసారాణి, ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఒ నీలిమ, సహాయక సిడిపిఒ శ్రీలత తదితరులు ఉన్నారు.

మధ్యవర్తిత్వంపై శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- లీగల్ : ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలకు 72 మంది న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై ఒక్కరోజు ఓరియంటేషన్ తరగతులను మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు హాజరై ప్రసంగించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచన మేరకు ఈ శిక్షణ చేపట్టినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో పేరుకుపోయిన కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ద్వారా భవిష్యత్తులో రాజీలు జరగనున్నాయని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసిరావు మాట్లాడుతూ, శిక్షణ పొందిన న్యాయవాదులకు రాబోవు 90 రోజులు జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను అప్పగించి మధ్యవర్తిత్వంతో పరిష్కారం చేయునట్లు వివరించారు. అనంతరం సాయంకాలం ఐదు గంటలకు నూతన కోర్టు భవనం నుండి గ్రీన్ పార్క్ హోటల్ మీదుగా శిక్షణ పొందిన న్యాయవాదులతో మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకులుగా కేరళ రాష్ట్రానికి చెందిన పిజి.సురేష్, విపి.తంకాచన్ న్యాయవాదులకు శిక్షణ ఇచ్చారు.

విజేతలకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి -గాజువాక : అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో గెలుపొందిన పదో తరగతి చదువుతున్న ఎస్‌కె.నగీన, 9వ తరగతి చదువుతున్న ఎన్.గీతాకారి, ఎనిమిదో తరగతి చదువుతున్న ఎస్.హేమలతకు మంగళవారం గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్లో మెమొంటోతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం కె.విజయప్రశాంతి, వార్డ్ నివాస్ నాయకులు కె.కిరీటం, సంతోషం, ఇ.కళ్యాణి పాల్గొన్నారు.

విశాఖ విమల విద్యాలయాన్ని తెరిపించాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాము

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్‌లోని విశాఖ విమల విద్యాలయాన్ని తెరిపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన మంగళవారం ఆ పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి.రాము మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా నేటికీ ప్రారంభించకపోవడం దారుణమన్నారు. తక్షణమే గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీభరత్ జోక్యం చేసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 2000 మందికి పైగా విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారని, వారందరి భవిష్యత్తు ఇప్పుడు అగమ్య గోచరంగా మారిందని తెలిపారు. మొదట విడత ఫీజులు కూడా కట్టించుకున్న తర్వాత ఇప్పుడు ఇలా చేయడం దుర్మార్గమన్నారు. మరి కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు భయపడి టిసిలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిఇఒ కార్యాలయంలో సమర్పించేందుకు ఎన్ఒసి లెటర్ స్టీల్‌ప్లాంట్ అందించకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. గత మే నెలలో జరిగిన సమావేశంలో ఎన్ఒసి లెటర్ అందిస్తామని చెప్పిన యాజమాన్యం దానిని పాఠశాల యాజమాన్యానికి ఇవ్వకుండా విద్యార్థుల భవితవ్యాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించడం దారుణం అన్నారు. వెంటనే పాఠశాలలను ప్రారంభించక పోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, గుణ, శంకర్ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కార్మికుల తొలగింపు అన్యాయం


దీక్షలో కూర్చున్న కార్మిక సంఘాల ప్రతినిధులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికుల తొలగింపు అన్యాయమని సిఐటియు నాయకులు ఎన్.రామారావు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 1608వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రతినిధులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎన్.రామారావు మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కర్మాగారంలో కార్మికుల సంఖ్యను తొలగించడం ద్వారా జరిగే పరిణామాలను వివరించారు. ఆర్ఎంహెచ్‌పిలో కార్మికుల సంఖ్యను తొలగించడం ద్వారా బ్రాయిలర్ కోల్‌లో మంటలు చెలరేగాయని, దానిని ఆర్పే పనిని ఇంతవరకు కాంట్రాక్ట్ కార్మికులు చేసేవారని, నేడు వారు ఆ విభాగంలో తగ్గడంతో ఈ పరిస్థితి నెలకొందని వివరించారు. స్టీల్ ప్లాంట్‌లోని సిఐఎస్ఎఫ్ ఫైర్ సిబ్బంది కాంట్రాక్ట్ కార్మికులకు సహకరించే వారని, నేడు ప్రైవేటుకు అప్పగించడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఆర్ఎంహెచ్‌పి, సింటర్ ప్లాంట్ తదితర విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం ద్వారా కర్మాగార భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమేనని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికీ భూ నిర్వాసితులు ఎనిమిది వేల మందికి ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరారు. కార్మికుల పొట్టగొడుతూ ఉత్పత్తి పెంచుతామన్న స్టీల్ యాజమాన్య వైఖరి అత్యంత ప్రమాదకరమని, ప్రభుత్వం గమనించి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి ఇండిపెండెంట్ డైరెక్టర్లను నియమించేదని, వారి సూచనలు, సలహాలను యాజమాన్యాలు అమలు చేసేవని గుర్తు చేశారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటిని అపహాస్యం చేస్తూ వాటిలో రాజకీయ నిరుద్యోగులను నియమించిందని విమర్శించారు. ప్రభుత్వ డైరెక్టర్ల నియామకంలో కూడా అనేక అవకతవకలతో వ్యవహరిస్తోందన్నారు. ఈ పరిణామాలపై కార్మికవర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుల్లారావు, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా కుంచుమాంబ పండగ


పలువురికి సత్కారం చేసిన సభ్యులు

ప్రజాశక్తి -మాధవధార : శ్రీ మాధవ యువజన సమాజం ఆధ్వర్యాన మాధవధార కుంచుమాంబ అమ్మవారి పండుగ మంగళవారం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవధార, కళింగ నగర్, తెన్నేటి నగర్, మాధవనగర్ తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని శతకం పట్టు వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారికి పసుపు, కుంకుమ, వస్త్రాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా శ్రీ మాధవ యువజన సమాజం ఏర్పాట్లు చేసింది. శ్రీ మాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రామ్‌గోపాలరావు, సహాయ కన్వీనర్ పప్పల రామచంద్రరావు మాట్లాడుతూ, పూర్వీకుల నుండి క్రమం తప్పకుండా మాధవధార కుంచుమాంబ అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ ఏడాది గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం పార్టీ 51వ వార్డు అధ్యక్షులు సనపల కీర్తి, ఈస్ట్‌కోస్ట్ రైల్వే డివిజనల్ కో-ఆర్డినేటర్ పప్పల రామమోహన్రావు, విశాఖ బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరీ సనపల నరసింహస్వామి, మాధవ యువజన సమాజం దేవాదయ శాఖ చైర్మన్ నంబాల ఉదంతరావు, విఎంఆర్‌డిఎ మాజీ చైర్మన్ సనపల చంద్రమౌళి, ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్ర అధ్యక్షుడు కంచరాన సూర్యనారాయణ, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, 51వ వార్డు కార్పొరేటర్ ఆర్ వెంకటరమణ, జిల్లా మార్కెటింగ్ డైరెక్టర్ తమ్మినేని పద్మజ, వైసిపి మహిళా జిల్లా అధ్యక్షులు పేడాడ రమణి కుమారి, మాధవధార గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

అన్నప్రసాద వితరణ

మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన కుంచుమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ మాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రామ్‌గోపాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుంచుమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నంబాల ఈశ్వర్రావు మాట్లాడుతూ, ఏటా అమ్మవారి పండుగ సందర్భంగా సంస్థ తరపున ప్రసాద వితరణతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తమ్మినేని వెంకటేష్, అన్నెపు తారకరవికుమార్, సనపల వెంకటరావు, పూజారి సురేష్, పేడాడ మణికంఠ, కూన వాసు, కనుమటి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.


ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రామ్‌గోపాలరావు

సార్వత్రిక సమ్మె జయప్రదానికి విస్తృత ప్రచారం



కశింకోటలో మాట్లాడుతున్న శంకరరావు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సవరించి కార్మికులను యజమానులకు కట్టుబానిసలుగా మార్చే విధంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న జరుగు దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ అనకాపల్లి, విశాఖ జిల్లాలో మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

కశింకోట : మండలంలోని కశింకోట, తేగాడ, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, తాళ్లపాలెం, నరసింగపల్లి తదితర గ్రామాల్లోనూ, క్రెబ్స్, సిమెంట్ కంపెనీల వద్ద సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యాన ప్రచార జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల వలన కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు వంటి హక్కులన్నీ కోల్పోతారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు, కార్మికులు పాల్గొన్నారు.

చోడవరం : బుధవారం జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన బైక్ ర్యాలీ నిర్వహించారు. చోడవరం కోఆపరేటివ్ కాలనీ నుంచి కాలేజీ జంక్షన్, ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా కొత్తూరు జంక్షన్ వరకు సాగింది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కళ్యాణ, వై లోవరాజు, అప్పారావు, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు మజ్జి శంకర్, సత్యారావు, గణేష్, ప్రేమచంద్రశేఖర్ పాల్గొన్నారు.

పరవాడ : సింహాద్రి ఎన్టీపీసీ, ప్రభుత్వంగ సంస్థల పరిరక్షణ కోసం, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఎన్టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్టిపిసి మెయిన్ గేట్ వద్ద కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పిపి నాయుడు, పి. గోవిందరాజు, రామారావు పాల్గొన్నారు

చోడవరం : బుధవారం జరుగు దేశవ్యాప్త కార్మిక సమ్మెలో పాల్గొంటున్నట్లు మండలంలోని ఆశా కార్యకర్తలు గవరవరం పిహెచ్‌సి వైద్యాధికారికి మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బి.రామలక్ష్మి, నాయకులు కె.వరలక్ష్మి, తార, సంతోషి, కనుకలక్ష్మి, కల్యాణి పాల్గొన్నారు.

రాంబిల్లి : రాంబిల్లిలో మంగళవారం జరిగిన ఆశా డే సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేవుడు నాయుడు మాట్లాడారు. స్కీం వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని కోరుతూ జరుగు సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై రాము, ఆశ యూనియన్ నాయకులు పి.మంగ, చిన్నమ్ములు, నూకరత్నం, సత్యవతి, రమణమ్మ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల్ల 9న నిర్వహించనున్న దేశవ్యాప్తంగా సమ్మెకు ఎల్ఐసి ఉద్యోగులు సంఘీభావం ప్రకటించారు.కార్మిక హక్కుల పరిరక్షణ, బీమా రంగంలోని ప్రైవేటీకరణ వ్యతిరేకత, పెన్షన్, వేతన భద్రతల కోసం పోరాడాల్సిన అవసరం పట్ల అవగాహనతో ఉద్యోగులు మద్దతుగా నిలచారు. నర్సీపట్నం ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో ఉద్యోగులు మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో లంచ్ అవర్ డెమోనిస్ట్రేషన్ నిర్వహించి, సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మిక హక్కులు కాపాడాలంటూ నినాదాలు చేశారు. ఈ సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు, బీమా, బ్యాంకు, ప్రభుత్వ, సర్కారు రంగ సంస్థల ఉద్యోగ సంఘాలు కూడా మద్దతు ప్రకటించాయి

దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని మంగళవారం స్థానిక బ్యాంక్‌లు, పోస్టల్, ఎల్ఐసి కార్యాలయాలో ప్రచారం చేశారు. ఎల్ఐసి బ్రాంచ్ యూనియన్ అద్యక్షులు కెకె బి పడాల్, గిరిజన ఉద్యోగల సంఘం జిల్లా అద్యక్షులు ఎస్ ధనార్జన్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె త్రిమూర్తులు రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు పాల్గొన్నారు.



పరవాడ ఎన్‌టిపిసి వద్ద మాట్లాడుతున్న గనిశెట్టి

గొలుగొండ : అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఈనెల 9న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని అంగన్వాడీ యూనియన్(సీఐటీయూ) మండల కార్యదర్శి మంగ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఏఎల్.పురంలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగ మాట్లాడుతూ కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, అంగన్వాడీలను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గాజువాక : ఈ నెల 9వ తేదీన జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ నాయకులు జి.అప్పారావు పిలుపునిచ్చారు. గాజువాక సిఐటియు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి పాత గాజువాకలో నిర్వహించే ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.రాంబాబు, ఎ.నూకేశ్వరరావు, చిన్నారావు, ఎన్.రాజు, అచ్చయ్యమ్మ, మీనాక్షి, సూరిబాబు, బంగారినాయుడు, పాల్గొన్నారు.


భెల్ వద్ద గేటు మీటింగ్‌లో మాట్లాడుతున్న ప్రకాష్

భెల్‌లో..

సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ భెల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన సంస్థ మెయిన్ గేట్ ఎదుట మంగళవారం కూడా ప్రచారం నిర్వహించారు. భెల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జిటిపి ప్రకాష్, అఖిలపక్ష యూనియన్ నాయకులు సీతన్నాయుడు, వారాడ ఆనందరావు, కె.నారపరెడ్డి, సిహెచ్ మురళీశ్వరరావు, అల్సి అప్పలనారాయణ, బి.కృష్ణమూర్తి, హనుమాన్, ఎస్.జగన్నాథరావు పాల్గొన్నారు.

ములగాడ : సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన ఆటో ప్రచారం నిర్వహించారు. షిప్‌యార్డు, హెచ్‌పిసిఎల్, డాక్‌యార్డు, కోరమండల్, జివిఎంసి వార్డు ఆఫీసు, ముఠా, ధనరెడ్డి శరత్ గోడాన్స్, భవన నిర్మాణ కూడళ్లు, 40, 58, 59, 60, 61 62, 63 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పి.పైడిరాజు, ఆర్.లక్ష్మణమూర్తి, ఎన్.శ్రీను, ఎస్‌కె.సుభాని, ఎం.కోటి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : నష్టదాయక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలంటూ విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోర్టు చైర్మన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మసేన్, మంగయ్య నాయుడు, చందు, కనకారావు, లక్ష్మణరావు మాట్లాడారు. ప్రధాన పోర్టుల్లో జాతీయ ఆస్తుల మానిటైజేషన్ పైపులైన్ విధానాన్ని అమలు చేయడాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటన్నారు. కె.సత్యనారాయణ, జె.సత్యనారాయణ, పోతన, అంజి, రమణబాబు, నరసింగరావు, గణేష్ పాల్గొన్నారు.

జాతీయ సమ్మెను జయప్రదం చేయాలంటూ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో సిఐటియు జగదాంబ జోన్ కమిటీ జీపు జాతా చేపట్టింది. స్ప్రింగ్ రోడ్డు వద్ద ప్రారంభమైన ఈ జాతాను ఉద్దేశించి సంఘం జోన్ ప్రధాన కార్యదర్శి కర్రి చంద్రశేఖర్ మాట్లాడారు. ముఠా కళాసీ సీనియర్ నాయకులు నాయుడు జీపు జాతాను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో చంద్రమౌళి, కళాధర్, ముఠా కార్మికులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి : సిపిఎం

అనకాపల్లి : కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ నెల 9న బుధవారం దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను అనకాపల్లి జిల్లాలోని యావత్ ప్రజానీకం బలపరచాలని, కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మోడీ విధానాలను సమర్థిస్తూ ఎనిమిది గంటల పనిని రద్దుచేసి దాని స్థానంలో 12 గంటల పనిని ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఈ సమ్మెకు మద్దతుగా వామపక్ష పార్టీలు, వివిధ రాజకీయ పక్షాలు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయని, వాటిని జయప్రదం చేయాలని కోరారు.


రాంబిల్లిలో ఆశాలనుద్దేశించి మాట్లాడుతున్న దేముడునాయుడు

జర్నలిస్టులు పాల్గొనాలి

బుధవారం ఉదయం 9.45 గంటలకు డిఆర్‌ఎం కార్యాలయం నుండి కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న ర్యాలీకి ఎపిడబ్ల్యూజెఎఫ్ సంఘీభావం తెలిపినట్టు ఫెడరేషన్ నగర కార్యదర్శి జి.శ్రీనివాసరావు తెలిపారు. జర్నలిస్టులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.


నర్సీపట్నంలో బ్యాంకు ఉద్యోగులను కలిసిన సిఐటియు నేతలు


గొలుగొండ మండలం ఎఎల్.పురంలో పోస్టర్ ఆవిష్కరణ



విశాఖ స్ప్రింగ్ రోడ్డు ఆటో ప్రచారం

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన విరమించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-అనకాపల్లి : కూటమి ప్రభుత్వం మరోసారి 2024-25 వినియోగంపై రూ.842 కోట్లు సర్దుబాటు చార్జీలను మోపుతూ సదరన్, సెంట్రల్ పంపిణీ సంస్థలు చేసిన తాజా ప్రతిపాదనలను తక్షణమే విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2024 ఏప్రిల్ నుండి యూనిట్‌కు 40 పైసలు చొప్పున వినియోగదారుల నుండి అదనంగా వసూలు చేసిన ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.2,787 కోట్లు వినియోగదారులకు తిరిగి చెల్లించాలని కోరారు. తప్పుడు లెక్కలు ఇచ్చి అదనపు చార్జీలు వసూలు చేసిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరిగిన కరెంటు బిల్లుతో నానా అవస్థలు పడుతున్న వినియోగదారులపై మరోసారి రూ.842 కోట్లు సర్దుబాటు చార్జీల భారం మోపే ప్రతిపాదనలు చేయడం పచ్చి దుర్మార్గమన్నారు. అదనపు వ్యయానికి కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ హయాంలో మూడు రకాల ట్రూ అప్, సర్దుబాటు చార్జీల రూపంలో రూ.15,485 కోట్లు ప్రభుత్వం వచ్చాక అదనపు భారం మోపిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో అదనపు సర్దుబాటు ఛార్జీలు రూ.842 కోట్లు ప్రతిపాదనతలను ఉపసంహరించుకోవాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.

రాజశేఖర్‌రెడ్డి విగ్రహం తొలగింపుపై నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణం గవరపాలెం అరుంధతి నగర్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని కూటమి నాయకులు ఫిర్యాదు మేరకు జీవీఎంసీ అధికారులు తొలగించడంపై వైసిపి నాయకులు జీవీఎంసీ జోనల్ కార్యాలయం ముందు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనకాపల్లిలో అనుమతులు లేని విగ్రహాలు చాలా ఉన్నాయని, వాటిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు కెయం నాయుడు, గైపూరి రాజు, బొడ్డేడ శివ, జ్ఞాన్ దీప్, సిద్దార్థ, దాడి నారాయణరావు, కోరుకొండ రాఘవ, వేగి త్రినాథ్ పాల్గొన్నారు.

రాజశేఖర్‌రెడ్డి విగ్రహం తొలగించడం అమానుషం : కాంగ్రెస్

అనకాపల్లి గవరపాలెంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆయన జయంతి రోజునే తొలగించటం చాలా బాధాకరమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్న మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. అటు వైసిపి శ్రేణులు ఇటు కూటమి శ్రేణులు వారి స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని వాడుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. వైసీపీ శ్రేణులు వారికి తెలిసే అనుమతి లేకుండా రాత్రికి రాత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమంటే కూటమి శ్రేణులను కవ్వింపు చర్యలకు పాల్పడి, ఘర్షణ వాతావరణం సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని వ్యూహంలా కనిపిస్తోందని పేర్కొన్నారు. అధికారంలో వున్న కూటమి నాయకులు బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించాలని ఆందోళన చేయడం దుర్మార్గమన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ పరిధిలోని అనకాపల్లి మండలం, జీవీఎంసీలోని 165 అంగన్‌వాడీ కేంద్రాలకు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మంగళవారం సామాగ్రి పంపిణీ చేశారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, కుక్కర్, కడాయి, రెండు గిన్నెలు అందజేశారు. అలాగే కొత్తగా నియమితులైన ఒక అంగన్‌వాడీ టీచర్, ఆరుగురు ఆయాలకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో సిడిపిఓ పి.ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఆసుపత్రి కార్మికులను తొలగించాలని చూడడం అన్యాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులను తొలగించాలని చూడడం అన్యాయమని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో జిల్లా ఆసుపత్రి మాజీ అడ్వైజరీ కమిటీ మెంబర్ విల్లూరి పైడారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్మికుల పొట్ట కొడతారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను తొలగించాలని సూపరింటెండెంట్, కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెస్తున్న అడ్వైజర్ కమిటీ మెంబర్ తీరును ఖండిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు ఎన్టీఆర్ వైద్యాలయంపై దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో వేదిక నాయకులు బొడ్డేడ అప్పారావు, చిన్ని యాదవ్, బండి అప్పారావు, కొల్లి చిన్నప్పారావు, బొడ్డు సోమరాజు, ఆడారి బుచ్చిరాము, పల్లా సత్య అప్పారావు, వాసుపల్లి తాతయ్యలు, కుంచావారి చిన్ను, కాండ్రేకుల రామలింగేశ్వరరావు, దాడి నూక అప్పారావు పాల్గొన్నారు.



పంట కాలువ పూడికతీత పనులు ప్రారంభిస్తున్న పాత్రునాయుడు

చివరి ఆయకట్టు వరకు రైవాడ నీరు

ప్రజాశక్తి-దేవరాపల్లి : చివరి ఆయకట్టు వరకు రైవాడ నీటిని అందిస్తామని రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు అన్నారు. రైవాత జలాశయం నుండి సాగునీరు అందించే కాలువల పూడికతీత పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సాగునీటి కాలువల పూడికతీతకు రూ.75 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. కుడి, ఎడమ కాలువల కింద ఉన్న పిల్ల కాలువలను బాగు చేయించి ఖరీఫ్‌లో రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. జలాశయ డిఈ సత్యనారాయణ, ఏఈలు నందకిషోర్, నాగేంద్ర పాల్గొన్నారు.

బాధితులకు తోటి ఉద్యోగుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : రోడ్డు ప్రమాదంలో బాధితులుగా మారిని ఇద్దరు డ్వాక్రా సిఎల కుటుంబాలకు తోటి ఉద్యోగులు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని ఆర్.శివరామపురం గ్రామంలో డ్వాక్రా సిఎగా విధులు నిర్వహిస్తున్న దేవర చిలుకు నాయుడు గత నెల 11వ తేదీన విశాఖపట్నంలో బైక్ ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో చిలుకునాయుడు భార్య మృతి చెందగా, ఆయన తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. అలాగే తైపురం గ్రామంలో సిఎగా విధులు నిర్వహించిన నక్కా కుమార్ బైక్ ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లిపోయారు. ఆయన వైద్యానికి సుమారు రూ.6 లక్షలు ఖర్చయింది. ఈ నేపథ్యంలో తోటి సిఎలు, సీసీలు బుచ్చయ్యపేట మండల ఐకెపి సిబ్బంది లక్షా 20 వేలు రూపాయలు సమీకరించి ఒక్కో కుటుంబానికి రూ.60 వేలు చొప్పున మంగళవారం వారి ఇళ్లకు వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎం రాజబాబు, అప్పలనాయుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయశాఖ అధికారి భాస్కరరావు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన వరి సాగులో విత్తన శుద్ధి, భూసారం పెంపుపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట, సమ్మెద గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. చోడవరం సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వి.రవీంద్రనాథ్, మండల వ్యవసాయ అధికారి ఎల్.వై.కాంతమ్మ రైతులకు వరి వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. భూమి తప్పుగా ఆధార్ లింక్ అయినవారికి వివరాలు సరి చేసుకునేందుకు ఈనెల 10వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు.

10న మొక్కల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఈనెల 10వ తేదీన జరుగు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో మొక్కలు పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ-2 ఉషారాణి తెలిపారు. ఈ మేరకు కె.కోటపాడు మండలం సింగన్నదొరపాలెం, కొత్తూరు సోషియల్ ఫారెస్ట్రీ శాఖ నుండి మొక్కలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరాపల్లి మండలానికి 2,733 మొక్కలు కేటాయించినట్లు చెప్పారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ మొక్కలు సరఫరా చేశామని, 4 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఈ మొక్కలు పంపిణీ చేస్తామని చెప్పారు. విద్యార్థుల్లో పర్యావరణం పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఎంఎఎల్ పూర్వ అధ్యాపకులు ప్రభాకరరావు మృతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎఎంఎఎల్ కళాశాలలో సుదీర్ఘకాలం బోటనీ లెక్చరర్‌గా పనిచేసిన జి ప్రభాకర్‌రావు అనారోగ్యంతో మంగళవారం శారద కాలనీలో ఉన్న తమ స్వగృహంలో మృతి చెందారు. జార్జి క్లబ్ మెంబెర్‌గా ఆయన అనేక సేవలు అందించారు. కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు, పాలకవర్గం సభ్యులు, పూర్వ విద్యార్థుల తరపున ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

చదువుకు చక్కటి అవకాశం ఓపెన్ స్కూల్

కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

పలు కారణాలతో విద్యకు దూరమై మరలా చదువును కొనసాగించాలనుకునే వారికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా దూర విద్యా విధానం చక్కటి అవకాశమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. ఈ విధానంలో నేరుగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎపి సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ 2025-26 విద్యా సంవత్సర ప్రవేశ ప్రకటన, కరపత్రాలు, బ్యానర్లు, గోడపత్రికలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 ఏళ్లు నిండిన వారంతా సంబంధిత కేంద్రాల ద్వారా నేరుగా పదవ తరగతిలో చేరి, సెలవు దినాల్లో శిక్షణ పొంది, పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావచ్చని చెప్పారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి, కళాశాలల్లో చేరకుండా ఉండిపోయిన వారు, చేరి మధ్యలో మానేసిన వారు ఇప్పుడు నేరుగా ఆసక్తి ఉన్న సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ కోర్సులో చేర వచ్చని చెప్పారు. అర్హులైన వారు ఆన్లైన్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో నేరుగా చేరవచ్చన్నారు. కోర్సుల్లో చేరిన వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, సులభతరమైన స్వీయ అభ్యసన సామాగ్రిని అభ్యాసకుల ఇంటికే నేరుగా పంపించడం జరుగుతుందని తెలిపారు. జ్ఞాన ధార యూ ట్యూబ్ ఛానల్, ఓపెన్ స్కూల్ వెబ్సైట్ల ద్వారా సంబంధిత సబ్జెక్టుల పాఠ్యాంశాలు, పరీక్షల విధి విధానాలు, నమూనా ప్రశ్న పత్రాలు తదితర పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 31వ తేదీ లోగా ఆన్లైన్ ద్వారా సంబంధిత రుసుము చెల్లించి, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ రుసుము చెల్లింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు, మాజీ సైనిక ఉద్యోగులకు రాయితీ ఉందన్నారు. పూర్తి సమాచారానికి జిల్లా, మండల విద్యాశాఖల కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఒ గిడ్డి అప్పారావు నాయుడు, ఏపీసీ డాక్టర్ జయప్రకాష్, పరీక్షలు విభాగం అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి, డిసి ఇన్చార్జి పెనుమత్స కృష్ణంరాజు, సిసి వై.వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



బ్యానర్, కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, డిఇఒ

బిఎన్ రోడ్డు నిర్లక్ష్యంపై ప్రజాప్రతినిధులనూ ప్రశ్నించాలి

ప్రజాశక్తి-చోడవరం : భీమిలి నుండి చోడవరం మీదుగా నర్సీపట్నం వెళ్లే బిఎన్ రోడ్డు దుస్థితిపై ప్రజా ప్రతినిధులను కూడా ప్రశ్నించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు మంగళవారం చోడవరం రోడ్లు పక్కన ఉన్న గోతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎన్ రోడ్డుతో పాటు చోడవరం నుండి అనకాపల్లి రహదారి కూడా అత్యంత అధ్వానంగా ఉందన్నారు. దీని వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల చోడవరం కోర్టు అధికారులకు నోటీసులు జారీ చేయడాన్ని సిపిఎం హర్షం వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌కు, ఇతర అధికారులకు నోటీసులు ఇవ్వడంతో ఈ ప్రాంత వాసులకు న్యాయస్థానంపై మరింత నమ్మకం కలిగిందన్నారు. ఈ రోడ్డు దుస్థితికి ప్రజాప్రతినిధులు కూడా కారణమని, వారిని కూడా ప్రశ్నించాలని కోరారు. రోడ్లను బాగు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వడంతో పాటు అధికారంలోకి వచ్చినతరువాత సంక్రాంతి నాటికి రోడ్లు పూర్తి చేస్తామని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చెప్పిన మాటలు ఎక్కడా ఆచరణ రూపం దాల్చలేదని పేర్కొన్నారు. ఈ రోడ్డు దుస్థితిపై ప్రజా సంఘాలు, వివిధ పార్టీలు అనేక ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా ఇక్కడి ప్రజా ప్రతినిధులకు కనీసం చీమకుట్టినట్లయినా లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి అత్యంత ప్రాముఖ్యత గల బిఎన్ రోడ్డు, అనకాపల్లి రోడ్లను వెంటనే యుద్ధ ప్రాతిపదికన బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాలుష్య నియంత్రణ బోర్డు ఆఫీసు ఎదుట

క్రెబ్స్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-కశింకోట, విశాఖ కలెక్టరేట్ : కశింకోట మండలం తేగాడ (కొత్తపల్లి) క్రెబ్స్ కంపెనీ తెరిపించడానికి పిసిబి అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పరిశ్రమ కార్మికులు మంగళవారం విశాఖపట్నంలోని కాలుష్య నియంత్రణ బోర్డు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ మూతపడడంతో 500 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోగా, 1000 మంది పరోక్షంగా ఉపాధి కోల్పోయారని తెలిపారు. దీంతో వీరి కుటుంబాల పోషణ కష్టతరంగా మారిందన్నారు. 20 ఏళ్లు పైబడిన కాలం నుండి పని చేస్తున్నామని, ఈ వయస్సులో బయట ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేదని పేర్కొన్నారు. పరిశ్రమను ప్రారంభించడానికి పిసిబి అనుమతి ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎవి.అప్పారావు, కన్నబాబు, బాబురావు, నూకి నాయుడు, కార్మికులు పాల్గొన్నారు.



కాలుష్య నియంత్రణ బోర్డు ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న క్రెబ్స్ కార్మికులు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

వైసిపి కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైసిపి అనకాపల్లి పార్లమెంట్ ఇన్‌ఛార్జి కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని చిన్నప్పన్నపాలెం వద్ద మంగళవారం వైసిపి మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు క్రమశిక్షణగా మెలగాలని సూచించారు. చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి దొండా రాంబాబు, పార్టీ మండల అధ్యక్షులు కొల్లిమల్ల అచ్చంనాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

వైసిపి మండల విస్తృత స్థాయి సమావేశం

పరవాడ : పరవాడ వైసిపి కార్యాలయంలో పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం వైసిపి మండల అధ్యక్షులు కోన రామారావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలోని హామీలు, సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకే రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పేరిట వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మోసాలను, హామీలను అమలు చేయకపోవడం, జగన్ హయాంలో అమలు చేసిన పథకాలు వంటి అంశాలపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పిఎస్ రాజు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, పార్టీ నాయకులు గండి రవికుమార్, చుక్కా రామునాయుడు, బొద్దపు చిన్నారావు, దలాయి నదియా, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డెంగీపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం డెంగ్యూపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పూజ్య మేఘన డెంగ్యూ లక్షణాలు, నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ర్యాలీలో భాగంగా ప్రజలకు క్లీన్ అండ్ గ్రీన్, నీటి నిల్వల పరిశుభ్రతపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎం.ఆనంద్, హెచ్‌ఎస్ పుష్పరాజు, పిహెచ్‌ఎన్ అప్పలనర్సమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుపతిరావు ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందే నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలన్నారు. దోమతెరలు వాడుట వలన డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యనారాయణ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాల సంఘం అధ్యక్షులుగా బాబూరావు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని నూతనగుంటపాలెం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులుగా గౌతు బాబూరావు మంగళవారం ఎన్నికయ్యారు. ఈ పదవిలో గౌతు బాబూరావు రెండు సంవత్సరాల పాటు, తరువాత మూడేళ్లు కలిగట్ల సంజీవి కొనసాగాలని సభ్యులు తీర్మానం చేశారు. డైరెక్టర్లుగా ధనంరెడ్డి పార్వతి, కాయల లక్ష్మి, చిక్కాల నూకరాజు, కాయల బాబురావు, తాటిపాకల సత్యనారాయణ, గేదేల కృష్ణ, కలిగట్ల తాతారావు, నమ్మి నరసింగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కూటమి నాయకులు యలమంచిలి వెంకటరావు, కలిగట్ల సింహాద్రి, సిరసపల్లి శ్రీనివాసరావు, తాడి లచ్చబాబు, సరలంపూడి రాజు, పాల సంఘం మాజీ అధ్యక్షులు దండిన శ్రీనివాసరావు, ఉగ్గిన భాస్కరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-కె.కోటపాడు : కె.కోటపాడు మండలం, కొరువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం స్వర్ణప్రియ, వేపగుంట హైస్కూల్ హెచ్‌ఎం కమల కుమారి, అమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గొంప వెంకటరావు, ఉపాధ్యాయులు చేతులు మీదుగా ఈ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి 100శాతం మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని కోరారు. ట్రస్టు సేవలను హెచ్‌ఎం, ఉపాధ్యాయ సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జూరెడ్డి దివాకర్, లెక్కల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎన్‌ఎంఎంఎస్ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

పండ్ల తోటల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



మాడుగులలో మొక్కలు నాటుతున్న అధికారులు, నేతలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : ఉపాధి హామీ పథకం నిధులతో రైతులకు అందిస్తున్న పండ్ల తోట మొక్కలతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎంపీడీవో సాంబశివరావు అన్నారు. ప్రతి నెల 8వ తేదీ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గొండుపాలెం గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ ఎస్.అప్పలరాజు, టిఎలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

చోడవరం : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు అన్నారు. మండలంలోని రాయపురాజుపేట గ్రామంలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగగంగాధర్, ఎంపీడీవో ఆంజనేయులు, కార్యదర్శి నారాయణ రావు, టిడిపి మండల అధ్యక్షుడు కనిశెట్టి సన్యాసిరావు, సర్పంచ్ బొడ్డేడ రామనాయుడు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని ఉగ్గినపాలెంలో పండ్ల తోటల పెంపకం కార్యక్రమం శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ మంగళవారం చేపట్టారు. కొబ్బరి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, ఎంపిడిఓ వివి.రవి కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని ఆరిపాక గ్రామానికి చెందిన రైతు దొడ్డి శ్రీనివాసరావు పొలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేపట్టారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ మంజుల వాణి, ఎంపీడీవో పి.పద్మజ, వైస్ ఎంపీపీ శరగడం ఝాన్సీ లక్ష్మీరాణి రాము, వైసిపి నాయకులు కర్రి కనకరాజు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శరగడం శంకరరావు, జనసేన నాయకులు సాలాపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని సీతానగరం గ్రామంలో పండ్ల తోటల నాటే కార్యక్రమం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ పూర్ణిమ దేవి, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, గ్రామ సర్పంచ్ సుంకర్ చంటి పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలోని మామిడివాడలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మొక్కలు నాటారు. అనంతరం 120 మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

నాతవరం : మండలంలో 125 ఎకరాలలో 55 మంది రైతుల భూములలో ఉపాది హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. చమ్మ చింత గ్రామంలో టిడిపి నాయకులు అప్పన సత్యనారాయణ, అప్పన విజయభాస్కర్, విఆర్‌పి అప్పారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నాతవరంలో 70 ఎకరాలలో జీడి,కొబ్బరి ,వివిధరకాల పండ్ల మొక్కలు నాటారు.

కోటవురట్ల :ఉపాధి హామీ నిధులతో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం కల్పిస్తుందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు అన్నారు, మంగళవారం లింగాపురం గ్రామంలో పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం చుట్టారు,

ఎపిఒ నాగరాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 125 ఎకరాల లక్ష్యంగా చేసుకొని 89 మంది రైతులను గుర్తించామని, మంగళవారం 40 ఎకరాలలో 38 మంది రైతులకు జీడి మామిడి, సపోటా, నిమ్మ, కొబ్బరి, డ్రాగన్, జామ, ఆయిల్ ఫామ్ మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు,

కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లింగన్న నాయుడు, ఎంపిడిఒ చంద్రశేఖర్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు ప్రకాష్, టిడిపి సీనియర్ నాయకులు జానకి శ్రీను, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : మండలంలో చెట్టుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద విఆర్‌పి షేక్ జిలాని పర్యవేక్షణలో ఽఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి సంబంధించి మొక్కలు నాటారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు చక్రవర్తి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు పెంపకానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీ శ్రావణి,, ఫణి, గ్రామ పెద్ద గజాల సూరిబాబు, జనసేన నాయకులు రమణ, కో-ఆపరేటివ్ చైర్మన్ అప్పికొండ రాజు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మట్టా సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు కలిమి సత్తిబాబు పాల్గొన్నారు

మాడుగుల :ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు మామిడి,కొబ్బరి, జీడిమామిడి, పామాయిల్ మొక్కలు పెంచడానికి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి రాజారాం అన్నారు. మంగళవారం మాడుగుల గ్రామానికి చెందిన ఇంటి సత్తిబాబు 1.50 ఎకరాల భూమిలో కొబ్బరి మొక్కలు నాటారు. మండలంలో 61 మంది రైతులకు 68.50 ఎకరాల్లో 4900 పండ్ల మొక్కలు నాటుతున్నట్లు ఎపిఒ మురళీకృష్ణ అన్నారు. పండ్ల తోట్ల పెంపకానికి ఏటా ఎకరాకు రూ.26,306 ఆర్థికసాయాన్ని మూడేళ్లపాటు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు.

కార్యక్రమం లో సర్పంచ్ ఎడ్ల కళావతి , వైస్ సర్పంచ్ వరహాలు ,వైస్ ఎంపీపీ విజయలక్ష్మి , ఎంపీడీఓ కొంకి అప్పారావు, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు ఒమ్మాలి ఎస్ సర్పంచ్ సన్యాసిరావు , క్లస్టర్ ఇంచార్జ్ రమేష్ కూటమి నేతలు రంజిత్ వర్మ, సూర్యనారాయణ వర్మ , కాశీ బాబు రంగం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ప్రజాశక్తి-రావికమతం:యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని,నవోదయ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ పట్నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం నవోదయ పబ్లిక్ స్కూలు దరి తులసి కళ్యాణమండపం వద్ద పతంజలి యోగ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, జీవితంలో యోగా భాగం కావాలని, ప్రతిరోజూ యోగాకు కొద్దిసేపు కేటాయిస్తే ఆరోగ్యపరంగా ప్రయోజనం ఉంటుందన్నారు ఉద్యోగ, వ్యాపార, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న అనేకమందిచి యోగాతో ఒత్తిడి నుంచి ఉపశమనం, మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. యోగా టీచర్ ఎస్. శివపార్వతి తులసి కళ్యాణ మండపం వద్ద ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు యోగా తరగతులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహిస్తారని, ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో రామానాయుడు పాల్గొన్నారు.

అర్హులందరికీ అన్నదాత సుఖీభవ అందించాలి

ప్రజాశక్తి- నర్సీపట్నం : అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులందరికీ లబ్ధి చేకూర్చాలని, అర్హుల ఎంపికలో నిర్లక్ష్యం చేయరాదని తహసిల్దార్ రామారావు అన్నారు, స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో విఆర్ఒలతో సమావేశంలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 216 మంది రైతులను వివిధ కారణాలతో పెండింగ్ చూపిస్తుందని, వాటి కారణాలపై సమగ్రంగా విచారించి అర్హులను గుర్తించాలని సూచించారు, అదేవిధంగా కౌలు రైతు కార్డులను దరఖాస్తుదారులందరికి అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, నీటి తీరువా పన్నులు సుమారు రూ.51 లక్షల వరకు వసూలు చేయాల్సి ఉందని, వాటిని వసూళ్లను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు.

పాన్ షాపులపై ముమ్మర దాడులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : పాఠశాల, కళాశాల ప్రాంగణాలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్‌షాపులపై మంగళవారం పోలీసులు దాడులు చేసి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు రూరల్ సిఐ ఆధ్వర్యంలో పాన్ షాప్‌లపై దాడులుచేసి, గుట్కా, పాన్ పరాగ్ సిగరెట్లు వంటి పొగాకు ఉత్పత్తులు, ఇతర మత్తు పదార్థాలతోపాటు మద్యం అమ్మకాలపై నిఘా పెట్టి తనిఖీలు చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన నిషేధిత గుట్కాలు, సిగరెట్లు అమ్ముతున్న దుకాణయజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. జరిమానాలు విధించినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

వైఎస్ఆర్‌కు ఘననివాళి



రక్తదానం చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు కెకె.రాజు, ఇతర వైసిపి నేతలు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని ఊరూరా ఘనంగా నిర్వహించారు, వైఎస్ఆర్ చిత్రపటానికి వైసిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొన్నిచోట్ల కాంగ్రెస్ నేతలు కూడా వైఎస్ఆర్ జయంతిని నిర్వహించారు.

ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం

వైసిపి విశాఖ జిల్లా కార్యాలయంలో జరిగిన వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పలువురు నేతలు పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు సహా పలువురు రక్తదానం చేశారు. పార్కు హోటల్ జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, శాసన మండలి సభ్యులు వరుదు కల్యాణి, కుంభా రవి బాబు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొన్నారు. జగదాంబ జంక్షన్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పూలమాల వేసి నివాళ్లర్పించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనకాపల్లి మండలం తుమ్మపాల మెయిన్ రోడ్ పెట్రోల్ బంకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనకాపల్లి సర్వకామదాంబ పార్క్‌లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి మలపురెడ్డి కోటేశ్వరరావు శ్రద్ధాంజలి ఘటించారు. బుచ్చయ్యపేట మండలం రాజాం, మల్లం, బుచ్చయ్యపేట, దిబ్బిడి తదితర గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు నివాళు లర్పించారు. దేవరాపల్లి మండలం తెనుగుపూడిలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మనవపాక మండల కేంద్రంలో నందీశ్వర కళా ప్రాంగణం ఆవరణలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ పసాద్ నివాళులర్పించారు. సబ్బవరం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ మూడు రోడ్ల జంక్షన్‌లో రాజశేఖర్ రెడ్డి జయంతి విగ్రహానికి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ శ్రద్ధాంజలి ఘటించారు. అసకపల్లిలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కాపుశెట్టి శేషబాబు వైఎస్ఆర్‌కు నివాళు లర్పించారు. అచ్యుతాపురం మండలంలోని అచ్యుతాపురం, జగ్గన్నపేట, ఖాజీపాలెం, తిమ్మరాజుపేట, కొండకర్ల, చీమలపల్లి, మల్లవరం, వెదురువాడ, గొర్లి ధర్మవరం, తదితర గ్రామాలలో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. పరవాడ సంతబయలు వద్ద రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు నివాళులర్పించారు. కశింకోట మండలం తాళ్ళపాలెం జంక్షన్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైసిపి అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మలసాల భరత్ కుమార్ నివాళులర్పించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని మధురవాడ చంద్రంపాలెం బాపూజీ కళా మందిరంలో, జివిఎంసి 40వ వార్డు పరిధి ఎకెసి.కాలనీలో, పెందుర్తిలో మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు ఆధ్వర్యాన, జివిఎంసి 13వ వార్డులో వార్డు వైసిపి సీనియర్ నాయకులు సత్యాల వెంకట్ ఆధ్వర్యాన వైఎస్ఆర్‌కు నివాళు లర్పించారు. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యాన మహిళలకు చీరలు, పండ్లు అందజేశారు. భీమునిపట్నం మండలం టి.నగరపాలెం, జివిఎంసి 2, 3,4 వార్డుల్లో వైఎస్ఆర్ విగ్రహాల వద్ద వైసిపి నాయకులు నివాళు లర్పించారు. ఎంపిపి వాసురాజు తదితరులు పాల్గొన్నారు. ఆనందపురం మండలం వేములవలస కూడలిలో భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యాన నివాళులర్పించారు.

నర్సీపట్నం ఎన్టీఆర్ మున్సిపల్ మినీ స్టేడియంలో వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, జెడ్‌పిటిసి లంక సూర్యనారాయణ, ఎంపిపి ఇసరపు తాతారావు, నివాళు లర్పించారు. నక్కపల్లి వైసిపి కార్యాలయం వద్ద వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు నివాళులర్పించారు ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్‌పిటిసి కాసులమ్మ పాల్గొన్నారు. ఉపమాకలో వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. కోటవురట్లలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, వైసిపి మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, దత్తుడు రాజు, సర్పంచ్ అనిల్ కుమార్ నివాళులర్పించారు. మాడుగుల బస్టాండ్ ఆవరణలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పడాల కొండలరావు ఆధ్వర్యంలో నివాళు లు అర్పించారు. ఆసుపత్రి, వద్ధాశ్రమంలో రోగులకు, వృద్ధులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల, పప్పుశెట్టిపాలెం, జోగుంపేట, ఏఎల్.పురం మేజర్ పంచాయతీలో వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు. జెడ్‌పిటిసి సుర్ల గిరిబాబు వైసిపి మండలఅధ్యక్షులు పాల్గొన్నారు.



దేవరాపల్లిలో వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న బూడి, తదితరులు

రీసర్వే తప్పిదాలపై విచారణ

ంప్రజాశక్తి- రావికమతం: మండలంలో కవగుంట, గర్నికం గ్రామాలకు చెందిన గిరిజన, దళిత రైతుల భూముల వివరాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదులో మంగళవారం తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి విచారణ చేపట్టారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ సూరిబాబు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల దళిత, గిరిజన రైతులు చేతుల జోడించి మోకాలుపై నిల్చుని వినూత్న రీతిలో నిరసన తెలిపిన నేపథ్యంలో అధికారులు స్పందించారు.



గ్రామసభలో విచారిస్తున్న తహశీల్దార్ అంబేద్కర్

తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మంగళవారం రెవిన్యూ సిబ్బంది గర్నికం, కవగుంట గ్రామాలలో విచారణ చేపట్టారు. గిరిజన, దళిత రైతుల పలువురు తాము సాగు చేసుకుంటున్న భూములకు ఇదివరలో ప్రభుత్వం తమకు పట్టాలు, పాస్ పుస్తకాలు ఆన్‌లైన్ చేశారని, అయితే ఇటీవల జరిగిన రీ సర్వేలో రెవెన్యూ, సర్వే సిబ్బంది తమ భూములకు ఆన్‌లైన్ చేసి, పాస్ పుస్తకాలు ఇవ్వాల్సి ఉండగా తమ భూములను ప్రభుత్వ గయాలుగా నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని గిరిజన, దళిత రైతులు రోబ్బా నాగరాజు, బీరాదేవుడమ్మ, సమాల కళ్యాణం, కిముడు వెంకన్న దొర పలువురు తహసీల్దారును నిలదీశారు. దీనికి స్పందించిన తహసిల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ డి పట్టా భూములు వెబ్‌ల్యాండ్‌లో మార్పులు, చేర్పులు చేయడానికి తమకు ఎటువంటి అధికారం లేదని గ్రామ సభలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డి పట్టా భూములను నిషేధ జాబితాలో పెట్టిందని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చేంతవరకు తామేమీ చేయలేదని తేల్చిచెప్పారు. మార్పులు,చేర్పులకు అధికారం లేనప్పుడు రెవెన్యూ రికార్డుల్లో తమ పేరున ఉన్న భూములను, పేర్లను, రెవిన్యూ అధికారులు ఏ విధంగా తొలగించారో చెప్పాలని తహశీల్దార్‌ను నిలదీశారు. అయితే తహశీల్దార్ తానేమీ చేయలేనని చేతులెత్తేయడంతో దళితగిరిజన రైతులు వెనుతిరిగారు

బాధిత రైతులకు న్యాయం చేయాలి

. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. గోవిందరావు మాట్లాడుతూ దళిత గిరిజన ఆదివాసి రైతులకు జరిగిన అన్యాయాన్ని తక్షణమే సరి చేయాలని, వారు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు, పాసుపుస్తకాలు, ఇవ్వాలన్నారు.. రెవెన్యూ అధికారులు చేసిన తప్పులకు నిరుపేద రైతులను బలిచేయడం సరికాదన్నారు. అధికారుల నిర్వాకంతో బ్యాంకు రుణాలతోపాటు అన్నదాత సుఖీభవ వంటి పథకాలకువీరు దూరమౌతారని మండిపడ్డారు. కలెక్టర్, ఆర్‌డిఒ, తహశీల్దార్లకు ఇప్పటికే పలుసార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాని నేపథ్యంలో రాష్ట్ర అధికారుల దృష్టికి ఎందుకు తీసుకెళ్లడం లేదని మండిపడ్డారు. తక్షణమే బాధిత రైతులకు న్యాయం చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనిపై జాయింట్ కలెక్టర్ జోక్యం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్. సూరిబాబు, పలువురు గిరిజన, ఆదివాసి రైతులు పలువురు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలని వినతి



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలో చందనాడ రెవెన్యూలో వైజాగ్. చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం సేకరించిన ఇళ్లు, షెడ్డులు, ఇతర ఆస్తులకు పరిహారం చెల్లించాలని కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, ఎంపిటిసి గంటా తిరుపతిరావు, తళ్ల భార్గవ్ కోరారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నర్సీపట్నం ఆర్‌డిఒ వివి రమణను కలిసి వినతి పత్రం అందజేసారు. చందనాడ రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 90లో చందనాడ, తమ్మయ్యపేట, తుమ్మలపేటలో ఇల్లులు, షెడ్డులో, వర్మి కంపోస్టులు, చెట్లు, పాకలు, గుల్లబట్టిలకు పరిహారం చెల్లించాలని కోరారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంచి చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీ నానాజీ, మణిరాజు, పలువురు నిర్వాసితులు పాల్గొన్నారు.

ఎర్రయ్య కుటుంబానికి చేయూత



సాయం అందజేస్తున్న శ్రీనివాస్, తదితరులు

ప్రజాశక్తి -పాయకరావుపేట : సముద్రంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన పూడిమడక గ్రామానికి చెందిన చోడిపిల్లి యర్రయ్య కుటుంబానికి పాయకరావుపేట మండలం, వెంకటనగరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్, రత్నయమ్మపేట చిత్ర హేచరీ జనరల్ మేనేజరు పిరమళ్ల నాగేశ్వరరావు, పెంటకోట గ్రామ పెద్ద చేపల దేవుడు మానవతా దృక్పథంతో స్పందించారు. ఎర్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. యర్రయ్య తల్లి చోడిపిల్లి దేవుడమ్మకు రూ.పది వేల నగదు, రెండు బియ్యం బ్యాగులు అందజేశారు. తీనార్ల ఎంపిటిసి మేరుగు నాగేశ్వరావు, వైస్ ఎంపిపి ఓసిపిల్లి శ్రీను, ఉమ్మిడి అప్పారావు పాల్గొన్నారు.

పిఎసిఎస్ అధ్యక్షుల నియామకం



వేచలపు జనార్ధనరావు

ప్రజాశక్తి -కోటవురట్ల : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షునిగా వేచలపు జనార్ధన రావును నియమించారు. అలాగే పిఎసిఎస్ సభ్యులుగా సుంకర బాబ్జి, చిటికెల సత్యనారాయణలను నియమించారు వీరి నియామకం పట్ల ఆయా ప్రాంతాల్లో టిడిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పాయకరావుపేట,: పాయకరావుపేట పిఎసిఎస్ ఛైర్మన్‌గా మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త దేవవరపు రాజుబాబు (అప్పారావు) నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ంరాజుబాబు నియామకం పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ... తనకు పదవి కల్పించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు.



దేవవరపు రాజుబాబు

కాలేజీలకు బస్ సౌకర్యం కల్పించండి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : శివపురం నుంచి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల వరకు బడి బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ నేతలు కోరారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ధీరజ్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గౌతం, డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి చాలామంది విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారని, కానీ వాళ్లకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందుల ఎదుర్కొంటున్నారన్నారు. . శివపురం నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వరకు సుమారుగా నాలుగైదు కిలోమీటర్లు దూరం ఉందని, ఈ నేపథ్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో కాలేజీకి వచ్చిపోయేందుకు విద్యార్థులకు బస్‌సౌకర్యం లేక కాలినడకన వెళుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాలు, ఎండల సీజన్‌లో విద్యార్థులు పడే కష్టాలు చెప్పనలవి కాదన్నారు. శివపురంలోనే హాస్టల్ సదుపాయం ఉందని, అక్కడి నుంచి రోజూ 150 నుంచి 200 మంది విద్యార్థులు జూనియర్,డిగ్రీ కాలేజ్ వరకు నడిచి వెళ్తున్నారన్నారు. విద్యాసంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టి పెట్టుకుని బస్ సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ నేతలు కోరారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు వికాస్,విష్ణు,కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

వెండి ఆభరణాల వితరణ

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలో రేబాక శ్రీ గూడుపమ్మ ఆలయానికి మంగళవారం కాకినాడ జిల్లా, నాగులాపల్లికి చెందిన దాతలు అనిశెట్టి సుబ్బిరెడ్డి, సునీత కుమారి, సత్యానంద రెడ్డి,ఈశ్వరి దంపతులు రూ. లక్ష విలువైన వెండి ఆభరణాలు అందజేశారు.అమ్మవారికి వెండి త్రిశూలం, కుంకుమ భరిణిని ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజుకు అందజేశారు. పూజా కార్యక్రమం అనంతరం వాటిని అమ్మవారికి అలంకరించారు.

అనేక ప్రాంతాలకు చెందిన భక్తులు రేబాక గూడుపమ్మను ఆలయాన్ని దర్శించుకున్నారు. సాయంత్రం వరకూ భక్తుల రద్దీతో ఆలయం కిటకిటలాడింది. రమణయ్యపేట భజన సమాజం గాయకులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో శానాపతి విజయ్ కుమార్, నడిగట్ల చిన్నబ్బాయి, గూడుపు రాజులు తదితరులు పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-రావికమతం: డెంగీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ తెలిపారు. మంగళవారం డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా పిహెచ్‌సి సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.కొత్తకోట జూనియర్ కాలేజీ , జెడ్‌పిహైస్కూల్ విద్యార్థులకు హెచ్‌బి, ఎత్తు, బరువు మొదలగు పరీక్షలను నిర్వహించారు,కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు, హెచ్. ఈ రమణమ్మ, హెచ్.వి ఎర్ర మ,ఎం ఎల్ హెచ్ పి, పలువురు ఎఎన్ఎం, ఆశ లు పాల్గొన్నారు.

తడిపొడి చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-నక్కపల్లి :గ్రామాల్లో ఇంటింటా తడి పొడి చెత్తను సేకరించాలని ఎంపిడిఒ సీతారామరాజు అన్నారు. మండలంలో గొడిచెర్ల, బంగారమ్మ పేట గ్రామాల్లో మంగళవారం శానిటేషన్ పనులను పరిశీలించారు. ప్రతి ఇంటా తడి పొడి చెత్తను సేకరించి, సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని గ్రీన్ అంబాసిడర్లకు సూచించారుబంగారమ్మ పేటలో అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి ఎం శ్రీను, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కోటవురట్ల గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపిడిఒ రఘురాం కోరారు, మంగళవారం పీకే పల్లి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.వాటర్ ట్యాంక్‌ల క్లోరినేషన్ నిర్వహించారు, కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాఠశాలలకు మొక్కల సరఫరా

ప్రజాశక్తి -నక్కపల్లి : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీన అన్ని పాఠశాలల్లోనూ పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి అన్నిఏర్పాట్లు చేపట్టినట్లు ఎంఇఒ నరేష్ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు మొక్కలు సరఫరా చేశామని, విద్యార్థులంతా తమ తల్లి పేరిట వారికి అనుకూలమైన స్థలంలో మొక్కలు నాటి సంరక్షించాలి అన్నారు. జానకయ్యపేట నర్సరీ నుండి మొక్కలను అన్ని పాఠశాలకు అందించినట్లు తెలిపారు.